క్లుప్తంగా

సమష్టిగా పనిచేద్దాం



తహసీల్దార్‌ను సత్కరిస్తున్న రెవెన్యూ సిబ్బంది

చిల్లకూరు: రెవెన్యూ కార్యాలయంలోని సిబ్బంది అందరం సమష్టిగా పని చేద్దామని తహసీల్దార్ శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. గురువారం ఆయన రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలు, టెక్నికల్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌ను రెవెన్యూ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమ్యస్వాతి పాల్గొన్నారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు

ఓజిలి: మానమాలలోని బాబా మందిరంలో సాయిబాబాకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటలకు కాకాడ హారతి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమాలకు కురుగొండ గ్రామానికి చెందిన కన్నా మంగమ్మ కుమారులు మణి, సుబ్రమణ్యం ఉభయకర్తలుగా వ్యవహరించారు.

వేగవంతం చేయండి

డక్కిలి: జగనన్న ఇళ్ల నిర్మాణాల పనులను వేగవంతంగా చేయాలని హౌసింగ్ ఈఈ మోహన్‌రావు తెలిపారు. మండలంలోని డక్కిలి, లింగసముద్రం, వెలికల్లు, మోపూరురోడ్డు సెంటర్‌లో జగనన్న లే అవుట్లలో జరుగుతున్న నిర్మాణ పనులను గురువారం ఆయన పరిశీలించారు. హౌసింగ్ డీఈఈ జహీర్ అహ్మద్, ఎంపీడీఓ ప్రసన్నకుమారి, ఏఈఈ రాజా పాల్గొన్నారు.

ప్రతిభకు పతకం



బహుమతులు అందుకున్న విద్యార్థులతో హెచ్‌ఎం

నాయుడుపేట: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పతకాలు అందించామని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బాణాల మునిరత్నం అన్నారు. గురువారం నాయుడుపేట జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా జ్ఞాన ప్రసూన, యశస్విని, శ్రీజకు పతకాలతో పాటు ప్రశంసా పత్రాలను అందించామన్నారు. కౌన్సిలర్ దార రవి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మునిరాజా, పీసీ చైర్మన్లు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో మాతమ్మ కొలుపు

చిల్లకూరు: స్థానిక అరుంధతీయవాడలో గురువారం మాతమ్మ కొలుపును భక్తి శ్రద్ధల నిర్వహించారు. చిల్లకూరు అరుంధతీయవాడలోని మాతమ్మ ఆలయంలో గురువారం నుంచి నాలుగు రోజుల పాటు అమ్మవారి కొలుపు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా తొలిరోజున అమ్మవారికి పుట్ట మట్టిని తీసుకుని వచ్చి విగ్రహం తయారు చేసి ఆలయ ఆవరణలో పోతురాజు ముగ్గును రంగులతో తీర్చిదిద్దారు. అంతకు ముందుగా గ్రామంలోని మహిళలు పుట్ట వద్ద పొంగళ్లుపెట్టారు.

చెంగాళమ్మ సేవలో సత్యవేడు ఎమ్మెల్యే

సూళ్లూరుపేట పట్టణంలోని చెంగాళమ్మ పరమేశ్వరిని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, ఈఓ ఆళ్ల శ్రీనివాసులురెడ్డి ఘనంగా స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన తరువాత ఆలయ మర్యాదలతో ఆయన్ని సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంటనే రవిరెడ్డి ఉన్నారు.

బస్సును ఢీకొన్న ట్రాక్టర్

దొరవారిసత్రం: ఓ కంపెనీకి వెళుతున్న బస్సును ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. ఈ ఘటన తనియాలి–బూదూరు గ్రామాల మధ్య గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. తనియాలి నుంచి బూదూరు వైపు వెళుతున్న ట్రాక్టర్ బూదూరు నుంచి తడ ప్రాంతంలోని కంపెనీకి వెళ్లే బస్సును ఢీకొంది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ బాగా దెబ్బతినింది. ట్రాక్టర్ డ్రైవర్ సుబ్బయ్య స్వల్పగాయాలతో బయట పడ్డాడు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదు అందలేదు.

భూ సమస్యలు పరిష్కరించండి

డక్కిలి: మండలంలోని అన్ని గ్రామాల్లో భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూ వివాదాలు పరిష్కరించే దిశగా , సమస్యలున్న గ్రామాలను గుర్తించి, క్షేత్రస్థాయిలో సిబ్బంది పరిశీలించి న్యాయం చేయాలని సూచించారు. రైతులు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూములు వివరాలను కూడా సిబ్బంది నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మికులకు విముక్తి

తడ: వ్యాపార సంస్థలపై కార్మిక శాఖ అధికారులు గురువారం దాడులు చేశారు. ఈ సందర్భంగా రెండు షాపుల్లో పని చేస్తున్న ఇద్దరు బాల కార్మికులను గుర్తించి, వారిని ఐసీడీఎస్ అధికారులకు అప్పగించారు. ఈ దాడుల్లో సురేష్, సత్యనారాయణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

■ షేక్ ఫాతిమాభేగంది వేణుంబాకం గ్రామం. ఈమెకు రెండు కిడ్నీలు దెబ్బతిన్నాయి. డయాలసిస్ తప్పదని నెల్లూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలోని వైద్యులు తెలిపారు. ఆమె ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండడంతో సచివాలయం సిబ్బంది ద్వారా పింఛన్ కోసం దరఖాస్తు చేసుకుంది. ఆమెకు అర్హత ఉండడంతో ఆమెకు ఏడాది నుంచి వైఎస్సార్ పింఛన్ మంజూరు అయ్యింది. దీంతో ఆమెకు ప్రతినెలా రూ.10 వేలు పింఛన్ అందుతోంది.



■ వేణుంబాకం ఎస్టీ కాలనీకి చెందిన తుపాకుల మునస్వామి వయోవృద్ధుడు. ఈయన ఎవరి వద్దకు వెళ్లకుండానే 60 ఏళ్లు నిండిన వెంటనే ఆ ప్రాంతానికి చెందిన వలంటీర్ గుర్తించి, ఆయనకు వైఎస్సార్ పింఛన్ మంజూరు చేయించింది. పింఛన్ నగదు రూ.2500 చొప్పున గత ఏడాది నుంచి అందుకుంటున్నాడు. ఎవరితో పనిలేకుండా అర్హతే ప్రామాణికంగా పింఛన్ మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని లబ్ధిదారుడు తెలిపాడు.



సేవలకు చిరునామా

అవినీతి రహిత పారదర్శక పాలన.. పల్లె ముంగిటే సేవలు.. వెరసి గ్రామీణులకు తప్పిన వ్యయప్రయాసలు.. శ్రమ.. కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు. సేవలకు చిరునామా.. తక్షణం సమస్యల పరిష్కారం. ఇదీ సచివాలయ వ్యవస్థ వచ్చిన అనంతరం పల్లెల్లో పరిస్థితి. ఫలితం నిరుపేదల కళ్లలో ఆనందం.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చల్లగా ఉండాలని ఆశిస్తున్న జనం.

- సచివాలయం వ్యవస్థతో సమూలమార్పులు
- గ్రామీణులకు చేరువైన సేవలు
- పల్లెల్లోనే సమస్యలు పరిష్కారం



తనియాలిలోని గ్రామ సచివాలయం.

దొరవారిసత్రం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సచివాలయ వ్యవస్థతో పాలనలో సమూల మార్పులు వచ్చాయి. గతం వరకు ఏ పనులకైనా ఎంతో కొంత ఖర్చుపెట్టందే ఫైళ్లు కదిలేవి కావు.. పనులు జరిగేది లేదు. ఇప్పుడు అవినీతికి చోటు లేకుండా అర్హతే ప్రామాణికంగా అందరి పనులు నిర్ణీత వ్యవధిలో చకచక జరుగుతున్నాయి.

వలంటీర్లే అన్ని తామై...

వంటీర్ వ్యవస్థలో భాగంగా ప్రతి 50 కుటుంబాలకు ఒక వలంటీర్లు నియమించారు. వలంటీర్లు అన్నీ తామై వ్యవహరిస్తూ ప్రజలకు అన్ని సేవలు అందిస్తున్నారు. ఆ వలంటీర్లు అర్హత ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్నారు. వీటితో పాటు రెవెన్యూ, భూసమస్యలు, విద్యార్థులకు అవసరమైన కులం, ఆదాయం తదితర ధ్రువీకరణ సర్టిఫికెట్లు, కొత్త రేషన్ కార్డులు, ఆధార్ సేవలు గ్రామాల్లోనే ఇంటి ముంగిటే అందుతున్నాయి. గత ప్రభుత్వం హయాంలో ఏది కావాలన్నా మండల కేంద్రానికి పరుగులు తీయాల్సి వచ్చేది. వ్యయప్రయాసలు పడాల్సి వచ్చేది. ప్రతి నెలా ఒకటో తేదీన వేకువజాము నుంచే తలుపు తట్టి పింఛన్ నగదు లబ్ధిదారులకు అందిస్తున్నారు. సచివాలయాలల్లో 565 ప్రభుత్వ సేవలు అందుతున్నాయి. మండలంలోని పూలతోట, తనియాలి సచివాలయ భవనాల నిర్మాణం ఇప్పటికే పూర్తి చేశారు. మిగిలిన సచివాలయాల భవనాల పనులు తుది దశలో ఉన్నాయి.

సచివాలయాల సంఖ్య	:	11
ఉద్యోగులు, సిబ్బంది సంఖ్య	:	83 మంది
అందించే సేవల సంఖ్య	:	565
మండలంలో మొత్తం వలంటీర్ల సంఖ్య	:	203 మంది
జనాభా	:	45,975

పదేళ్ల ప్రయత్నం ఫలించింది



నేను కూలి పనికి వెళ్లందే పూట గడవదు. పదేళ్ల కిందటే భర్తను కోల్పోయాను. అప్పటి నుంచి వితంతు పింఛన్ కోసం దరఖాస్తు చేస్తూనే ఉన్నాను. కానీ ఫలితం లేదు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వలంటీర్ పింఛన్ ఎందుకు రావడంలేదన్న విషయంపై ఆరా తీశారు. వితంతువు పింఛన్ వచ్చేలా చర్యలు చర్యలు చేపట్టారు. ఏడాది నుంచి పింఛన్ ఆమెకు అందుతుంది.

\- పిగిలాం రమణమ్మ, కొత్తపల్లి ఎస్సీ కాలనీ

నెల రోజుల్లోనే పింఛన్



మాది సూరపుఅగ్రహారం. నాకు రెండు కిడ్నీలు దెబ్బతినడంతో డయాలసిస్ చేసుకుంటూ కుటుంబాన్ని అతికష్టం మీద పోషిస్తున్నాను. సీకేడీయూ పింఛన్ కోసం సచివాలయంలో దరఖాస్తు చేసుకున్న నెల రోజుల్లో పింఛన్ మంజూరు అయ్యింది. ఏడాది నుంచి ప్రతి నెల రూ.10వేలు నగదును వలంటీర్లు అందిస్తున్నారు. జగనన్న చేసిన మేలు ఎప్పటికి మరువలేను. ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటాను.

\- సమ్మన శివయ్య, సూరుపుఅగ్రహారం

గడప గడపలో సంక్షేమ ఫలాలు

పెళ్లకూరు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనలో గడప గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. గురువారం మండలంలోని పునబాక, చవటకండ్రిగ, తూర్పుకండ్రిగ, చెరువు తట్టుకండ్రిగ గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నాలుగేళ్ల వైఎస్సార్ సీపీ పాలనలో రెండేళ్ల కరోనా కష్టాలు, చంద్రబాబు మిగిల్చిన అప్పులతో ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ రాష్ట్ర ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నెల్లూరు డీసీసీబీ చైర్మన్ కే సత్యనారాయణ రెడ్డి, ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రిస్కిల్లా, ఎంపీటీసీ సభ్యుడు కుమారస్వామి, పార్టీ మండల కన్వీనర్ సుధాకర్, నగరి నియోజక వర్గ పరిశీలకులు మధుసూదన్‌రెడ్డి, నాయకులు లింగమనాయుడు, సోమశేఖర్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, జయరామయ్య, రఘునాయుడు పాల్గొన్నారు.



కలవకూరులో పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య

గౌడ సంఘం వినతి

సూళ్లూరుపేట–నాయుడుపేట ప్రాంతాల మధ్య బీసీ వసతి గృహం ఏర్పాటు చేయాలని ఆ సంఘ నాయకుడు కిశోర్‌గౌడ్ ఎమ్మెల్యే సంజీవయ్యకు వినతి పత్రం అందజేశారు. వెంకటేశ్వర్లు గోపాల్, బాలసుబ్రమణ్యం, మణి పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): బాలాయపల్లి మండలంలోని సుబ్రమణ్యం గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రవీంద్రబాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజక వర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

19 నుంచి ఆన్‌లైన్ అడ్మిషన్లు

నాయుడుపేట: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సులో ప్రవేశానికి ఈ నెల 19వ తేదీ నుంచి ఆన్‌లైన్ అడ్మిషన్లకు దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ మధుసూదన్‌వర్మ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. బీఏ, బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ, (ఎంబీసీ), ఎంపీసీఎస్) కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు.

సేవలు సద్వినియోగం చేసుకోవాలి

ఓజిలి: పీఏసీఎస్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం అధ్యక్షురాలు ఉచ్చూరు శోభారాణి అన్నారు. కురుగొండ సహకార సంఘానికి అధ్యక్షురాలిగా శోభారాణి పదవీ బాధ్యతలు చేపట్టి మూడన్నరేళ్లు పూర్తి అయిన సందర్భంగా ఆమె గురువారం సొసైటీలో విలేకరులతో మాట్లాడారు. తమ సహకార సంఘంలో సుమారు రూ.24 కోట్ల రుణాలను రైతులకు అందించామన్నారు. రైతులు నుంచి రూ.2.10 కోట్లు డిపాజిట్లు సేకరించామన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ రవీంద్రయ్య, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఉచ్చూరు హరనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం

సైదాపురం: రెవెన్యూ సదస్సులతో పలు సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని వేములచేడులో సర్పంచ్ చెమిర్తి జనార్దన్‌రాజు అధ్యక్షతన గురువారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్ఐ ఆశ్వర్థనారాయణ,వీఆర్వో రఘు పాల్గొన్నారు.

ఆటపాటలతో విద్యాబోధన

రాపూరు: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధన చేస్తున్నామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి అన్నారు. గోనుపల్లె పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం జనభాగీదారి కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రమ్య, సుధ, మల్లేశ్వరి, శ్రావణి, సంపూర్ణ పాల్గొన్నారు.

పోలేరమ్మ సేవలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ





పోలేరమ్మ ఆలయంలో ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

గూడూరురూరల్: చెన్నూరులో ఉన్న పోలేరమ్మను గురువారం ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ వేర్వేరుగా దర్శించుకున్నారు. జాతర కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు వారు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా జాతర కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యే,ఎమ్మెల్సీని సత్కరించి, తీర్థప్రసాదాలను అందజేశారు.

ఎమ్మెల్యేతో అధికారుల భేటీ

గూడూరు: రాష్ట్ర ఎస్సీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్‌గా నియమితులైన ఎస్పీ దేవదానం, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ ఎస్‌కే షరీనా గురువారం ఎమ్మెల్యే వరప్రసాద్‌రావును ఆయన నివాసంలో కలిశారు.

నిధులు మంజూరుకు కృషి చేయండి

చిల్లకూరు: గూడూరు ఏఎంసీ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరుకు కృషి చేయాలని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావుకు ఏఎంసీ చైర్ పర్సన్ ఓడూరు యమునమ్మ విజ్ఞప్తి చేశారు. ఏఎంసీ చైర్‌పర్సన్ రెండో సారి నియమితులైన నేపథ్యంలో ఆమె గురువారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిసి శాలువ కప్పి సత్కరించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

గూడూరురూరల్: మండలంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ హామీ ఇచ్చారు. గూడూరులోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఎంపీపీ బూదూరు గురవయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సాధారణ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ హోదాలో తొలిసారిగా మండల పరిషత్ కార్యాలయానికి విచ్చేసి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్‌కు నాయకులు, అధికారులు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి కొందరు అధికారులు గైర్హాజరు కావడం మంచిపద్ధతి కాదన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారు లకు నివేదిస్తామని తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ మండలంలోని ప్రతి అధికారి ప్రజలకు చేరువగా ఉండాలన్నారు. ఎంపీపీ బూదూరు గురవయ్య మాట్లాడుతూ మండలంలో ప్రస్తుతం చాలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ఇంకా ఎక్కడైనా పనులు అవసరమని తెలియజేస్తే నిధుల మంజూరుకు కృషి చేస్తామన్నారు. తహసీల్దార్ లీలారాణి, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, గూడూరు జెడ్పీటీసీ సభ్యురాలు ఊటుకూరు యామిని, ఏఎంసీ చైర్‌పర్సన్ ఓడూరు యమునమ్మ, 24 సొసైటీ అధ్యక్షుడు అట్ల శ్రీనివాసులురెడ్డి, వైస్ ఎంపీపీ మానం ఇంద్రాణి, సర్పంచ్‌లు ఇనమల్ల శీనయ్య, బల్లి వెంకటేశ్వర్లు, విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

కోట: మండలంలోని వెంకన్నపాళెం వద్ద ప్రధాన రహదారిపై గురువారం మోటార్‌సైకిల్‌ను ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు.. వాకాడుకు చెందిన హరినాథ్ కోట నుంచి వాకాడుకు మోటార్‌సైకిల్‌లో బయలుదేరాడు. మార్గం మధ్యలోని వెంకన్నపాళెం వద్ద కోట వైపు వస్తున్న ఆటో మోటారుసైకిల్‌ను ఢీకొంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన హరినాథ్‌ను చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు. ఘటనపై విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ పుల్లారావు తెలిపారు.

రైతులకు తోడ్పాటు అందించాలి

నాయుడుపేట: వ్యవసాయశాఖ అధికారులు రైతులకు తోడ్పాటు అందించాలని ఏడీఏ ఉమ సూచించారు. నాయుడుపేట వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో సబ్ డివిజన్ స్థాయి అధికారులతో గురువారం ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ రైతు భరోసా విషయంలో రైతులకు అన్ని విధాలుగా సహకరించాలన్నారు. వ్యవసాయశాఖ అధికారులు వి నిరంజన్, జే గణేష్, సుచేంద్రప్రసాద్, దీప, అనురాధ పాల్గొన్నారు.

తూపాటికి నేదురుమల్లి పరామర్శ

వెంకటగిరి: ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన పట్టణంలోని బంగారుపేట రెండో వార్డు కౌన్సిలర్ తూపాటి సుజాత భర్త తూపాటి చెంచయ్యను వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి గురువారం పరామర్శించారు. ఆయన బంగారుపేటలోని చెంచయ్య నివాసానికి చేరుకుని చెంచయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జి ఢిల్లీబాబు, కౌన్సిలర్లు పేర్నేటి సుబ్బారావు, ఆటంబాకం శ్రీనివాసులు, ధనియాల రాధ, వహిద, నాయకులు వలికల కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

విద్యావిధానంలో సరికొత్త ఒరవడి



సూళ్లూరుపేట: జగనన్న విద్యాకానుక కిట్‌ను చూపుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

సూళ్లూరుపేట: విద్యావిధానంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సరికొత్త ఒరవడిని తీసుకొచ్చారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సూళ్లూరుపేట బాలికోన్నత పాఠశాలలో గురువారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో ఉత్తమ ప్రతిభ చూపిన చిన్నమాంబట్టు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని కే జనని, తాళ్వాయిపాడు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన కే స్వప్న), బీ హర్షిత, నాయుడుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల హెచ్‌ఈసీ గ్రూప్ విద్యార్థిని డీ ప్రత్యూష, దొరవారిసత్రం గురుకుల పాఠశాల విద్యార్థి పీఎస్ సత్య, సీఈసీ గ్రూపు విద్యార్థి ఎస్‌కే ఇల్సాన్, ఎంపీసీ గ్రూపు విద్యార్థి ఆర్ ప్రసాద్‌కు నగదు బహుమతి, జ్ఞాపిక, సర్టిఫికెట్ ను ఎమ్మెల్యే కిలివేటి అందజేశారు. అలాగే విద్యార్థులందరికీ జగనన్న విద్యాకానుక కిట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓలు కే ఆంజనేయులుశెట్టి, డీ మస్తానయ్య, ఎస్ ఇందిర, ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్మన్ కటకం దీపిక, మున్సిపల్ వైస్ చైర్మన్లు పీ పద్మామిల్టన్, చిన్ని సత్యనారాయణ, పూసల కార్పొరేషన్ డైరెక్టర్ తుపాకుల ప్రసాద్, వైఎస్సార్ సీపీ నాయకులు శెట్టి వేణుయాదవ్, అలవల సురేష్ పాల్గొన్నారు.

విద్యకు పెద్ద పీట

గూడూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగానికి పెద్ద పీట వేశారని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు పేర్కొన్నారు. స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయిలోని ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఆయన మాట్లాడుతూ విద్యతోనే సమసమాజస్థాపన సాధ్యమన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విద్యారంగంలో పెను మార్పులు తీసుకొచ్చిందన్నారు. జెడ్పీటీసీసభ్యురాలు యామిని తదితరులు పాల్గొన్నారు.

జన సంక్షేమమే జగనన్న లక్ష్యం



చింతగుంటలో నవరత్న పథకాల ముగ్గును తిలకిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, విక్రమ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్: జన సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సువర్ణపాలన అందిస్తున్నారని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరి రూరల్ మండలంలోని చింతగుంట పంచాయతీలో ఆ సర్పంచ్ కాలే చెంచు ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గుండ్లసముద్రం, చింతగుంట గ్రామాల్లోకి విచ్చేసిన నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఆయన తనయుడు నేదురుమల్లి విక్రమ్‌కుమార్‌రెడ్డికి స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు, కర్పూరహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పారవోలు ఎంపీటీసీ సభ్యురాలు పుల్లూరు శ్రీదేవి, పార్టీ ప్రచార విభాగం తిరుపతి జిల్లా అధ్యక్షుడు ఎస్ సురేష్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఎం వెంకటేశ్వర్లు, పీ ప్రసాద్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ జి ఢిల్లీ బాబు, నాయకులు కే శ్రీనివాసులరెడ్డి, సదారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ పి రామారావు, లాలాపేట పీఏసీఎస్ అధ్యక్షుడు భాస్కర్, పార్టీ జిల్లా సంయుక్త సహాయకార్యర్శి సీ హరికృష్ణ, టీ గణేష్‌రెడ్డి, ఏ గిరియాదవ్, వేణుగోపాలరెడ్డి, పేజీరాజ్ పాల్గొన్నారు.

సుపరిపాలన జగనన్నకే సాధ్యం

వెంకటగిరి: రాష్ట్రంలో సుపరిపాలన సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. 4వ వార్డు సాలీకాలనీలో గురువారం ఉద యం వార్డు కౌన్సిలర్లు ఎంపీ నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తొలుత చిన్నారులు నృత్య ప్రదర్శనలిచ్చి, పుష్పాలు, కర్పూర హారతులతో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తూ ప్రతి గడప వద్దకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు ధనియాల రాధమ్మ, కౌన్సిలర్లు, ఆటంబాకం శ్రీనివాసులు, వహిద తదితరులు పాల్గొన్నారు.



సాలికాలనీలో సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

కార్పొరేట్‌కు దీటుగా విద్యాబోధన



నిడిగల్లులో కిట్లను పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం ప్రదీప్, ఉపాధ్యాయులు

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యాబోధన అందిస్తున్నట్లు నిడిగల్లు జెడ్పీ హైస్కూలు హెచ్‌ఎం ప్రదీప్‌కుమార్ పేర్కొన్నారు. పాఠశాలలోని విద్యార్థులకు గురువారం జగనన్న విద్యాకానుక కిట్లను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ నాడు–నేడు ద్వారా తమ పాఠశాలలో అదనపు భవన నిర్మాణాలు చేపట్టినట్లు చెప్పారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. పేద విద్యార్థులు ఉజ్వల భవిష్యత్‌కు ప్రభుత్వం పుస్తకాలు, యునిఫామ్, బ్యాగ్ లు, షూ తదితర సామగ్రి ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకు విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. టీచర్లు హరికృష్ణ, మహేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాకానుక కిట్ల పంపిణీ

కలువాయి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో జగనన్న విద్యాకానుక కిట్లను జెడ్పీటీసీ సభ్యులు అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీపీ లక్ష్మీదేవి, ఎంఈఓ బాలకృష్ణారెడ్డి చేతుల మీదుగా గురువారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జనార్ధన రెడ్డి, ఉపాధ్యాయలు తదితరులు పాల్గొన్నారు.